# 4.03 నైతిక సమస్యలు

**జంతువుల యొక్క బాధను మనం సమర్ధించవచ్చా?**
ప్రజలకు మేలు చేసె ఉద్దేశముతో జంతువులను బాధించవోచ్చా అనే విషయములో ప్రజలకు అభిప్రాయాలు ఉన్నాయి.

దీనికి సమాధానం అనేది మనము మనుష్యులను జంతువులను ఏ విధంగా చూస్తున్నాము అనే దానిపై ఆధారపడి ఉంటుంది. మనము పైన చుసుకున్నట్లయితే మూడు విరుద్ధమైన కొత్త భావాలను మనము చూడ వొచ్చు.

జంతువులకు స్వేచ్చ అనె ఉధ్యమం మానవులను జంతు జాతులలో ఒక దానిగా చూస్తూ ఉంది. అంతె కాకుండా జంతువులకు మానవులకంటే ఎటువంటి ప్రత్యేకతలు లేవు అనె విషయాన్ని కూడ చెపుతుంది. వీరియొక్క వాదన జంతు ప్రయోగము అనేది జాత్యహంకారము, లింగ బేధము వంటి ప్రమాదకరమైన ఉపద్రవం వంటిది అని చెప్తున్నారు. ఇది పక్షపాత ధోరణిలో నడుపబడే అత్యంత క్రూరమైన చికిత్స.

దీనిలో ఉండే వ్యతిరేఖ కోణం ఏమిటంటే మానవులు అంతర్గతంగా తక్కువ స్తాయి కలిగిన జంతువులను సొంతం చేసుకోవొచ్చు. జంతువులు అనేవి విలువ కలిగినవి ఎందుకంటె అవి మానవాళికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. మానవుల యొక్క ప్రయోజనాలకు వారి యొక్క లాభం కోసం జంతువులను ఇబంబ్బది పెట్టడములో వారికి ఎటువంటి అవధులు లెవు.

ఎవరైనా పారిశ్రామిక వ్యర్థాల ద్వారా నవీన పద్ధతిలో చేసె వ్యవసాయ పారిశ్రామిక పాడి పద్ధతుల ద్వారా జంతువులకు హాని కలిగిస్తూ ఉన్నట్లయితే పైన చెప్పిన విధానాన్ని బట్టి వారితో వాదించ వచ్చు.

మూడవ పద్ధతి అనేది క్రైస్తవ కోణంలోనుంచి నిర్వహించబడినది. ఇది ఏమి చెప్తుంది అంటే మానవులకు మరియు జంతువులకు మధ్య అనేక జీవ సారుప్యతలు ఉన్నప్పటికిని మానవులు అనేకమైన, ప్రత్యేకమైన, ఉన్నత మైన విలువ కలిగినవారు. చాల మంది ప్రజలు మానవుల మధ్య జంతువుల మధ్య చాల స్పష్టమైన వ్యత్యాసాలను కనుగొనగలుగుచున్నారు. ఉదాహరణకు అందాన్ని అభినందించ గలిగె సామర్ద్యం కలిగిఉండుట, ఎది తప్పో, ఏది ఒప్పో అని చెప్ప గలిగె మనసాక్షి కలిగిఉండుట.

బైబిలు గ్రంథములోని మొదటి పుస్తకమైన ఆదికాండములో మనము చూసినట్లయితే దేవుడు మానవాళినందరిని తన స్వరూపమందు సృష్టించాడు. కాని దేవుడు మనుష్యులకు అత్యంతమైన విలువను ఇస్తున్నాడు. దేవుడు మానవులతో వ్యక్తిగతమైన సంబంధాన్ని కలిగి ఉండటానికి ఆవిధంగా వారిని సృష్టించాడు. ఈ యొక్క కారణము చేత మానవాళి జంతువులన్నిటి కంటె అత్యున్నతమైన స్థానంలో ఉన్నవి. ఏది ఏమైన కాని దేవుడే మానవులను, జంతువులను ప్రాణులుగా ఈ యొక్క భూమి మీదకి ఉనికిలోనికి తీసుకొచ్చాడు.

అయితే బైబిలు చెప్పేది ఏమిటంటే ప్రతి యొక్క మానవుడికి ఈ ప్రపంచం యెడల శ్రద్ధ తీసుకోవలసిన అవసరము ఉన్నది. వీటిలో జంతువులను గురించి కూడా శ్రద్ధ తీసుకోవాలి మన ఇష్టం వచ్చినట్లు చేయటానికి జంతువులు మనవి కావు. ఈ సహజమైన ప్రకృతిని మానవులు కేవలము జాగ్రత్త చేయువారు.

మనము దేవునితో మనకు ఉన్న సంబంధాన్ని ఇతర వ్యక్తులతో మనకున్న సంబంధాన్ని ఈ ప్రకృతితో మనకున్న సంబంధాన్ని జాగ్రత్తగా చుచుకోనుటకు సృష్టించ బడ్డాము. అయితే అన్నింటికి సృష్టికర్త అయిన దేవునికి మనము జవాభు చెప్పుకోవాల్సిన వారిగా ఉన్నాము.

### అన్ని జంతువులు సమానమైన విలువకలిగినవేనా
చాలా మంది ప్రజలు ప్రయోగాలలో చింపాంజీ లాంటి పెద్ద జంతువులను ఉపయోగించటానికి అసౌకర్యముగా భావిస్తారు. అయితే ఈ జంతువులు అత్యంత మేధస్సును, బాష నైపుణ్యాలను మనుష్యులకు ఉన్నటువంటి భావోద్వేగ ప్రవర్తనలను కలిగి ఉన్నాయి. ఇదే విధంగా ప్రయోగాలలో కుక్కలను, పిల్లులను, కుందేళ్ళను ఉపయోగించటం ద్వారా ప్రజలు కలత చెందుతున్నారు. అయితే తక్కువ తెలివితేటలు తక్కువ అందము కలిగి ఇంట్లో పెంపుడు జంతువులుగా ఉపయోగించటానికి వీలు లేని జంతువుల విషయములో వారు ఎటువంటి బాధ పడటము లేదు.

ఈ ప్రయోగాలలో చిన్న జంతువులు పడే బాధ కంటే పెద్ద జంతువులైన చింపాంజీ లాంటి జంతువులు పడే బాధ ఎక్కువగా వుంటుంది. ఈ పెద్ద జంతువులకు భావోద్వేగంగా కూడిన అనేక బాధలు ఉంటాయి. అవి ఎమిటంటే ప్రయోగము చేసేటప్పుడు వాటికి కలిగె భయము ఆందోళన. ప్రయోగము చేస్తున్నప్పుడు కిటకాలకు గాని పురుగులకు గాని బాధ అనేది ఉన్నదో, లేదో తెలుసుకోవటం అసాధ్యం ఎందుకంటే వాటి యొక్క నాడి వ్యవస్థ చాలా సులభముగా ఉంటుంది కాబట్టి అవి బాధ పడతాయో లేదో అనె విషయం కూడా శాస్త్రవేత్తలకు అనుమానముగా ఉంటుంది.

ఏ రకమైన జంతువు ఏ రకముగా బాధపడుతుందో మనం తెలుసుకోలేము కాబట్టి సాధ్యమైనంత వరకు ఈ ప్రయోగాలలో చిన్న జంతువులను ఉపయోగిస్తేనే మంచిది. ఎలుకలకు బదులుగా ఈగలను, తోక కప్పలను ఉపయోగించుకోవచ్చు. దీనికి అధనముగా ప్రయోగాలు చేసేటప్పుడు ప్రతి జాతి జంతువుకు తగినటువంటి నియమాలను మనము ఏర్పరచినట్లయితే వాటి యొక్క బాధను కొంతైన తగ్గించిన వారముగా అవుతాము.

### ప్రయోగాలు
మనకు జంతువుల యెడల మరియు మానవుల యెడల బాద్యతలు అనేవి ఉన్నట్లయితే మనం జంతు ప్రయోగములో నైతిక అయోమయాన్ని ఎదుర్కొనవలసి అవసరం ఉంటుంది. ఇక్కడ ఉన్న సమస్య ఏమిటంటే జంతు ప్రయోగం అనేది మానవులకు ఉపయోగ పడతు వారికి ఉన్న బాధకు ఉపశమనము కలిగిస్తూ ఉన్నాయి. మనం వాటికి సహాయం చెయ్యాల్సినది పోయి అవే మనకు సహాయము చేస్తున్నాయి.

మనము ఏదైనా ఒక నిర్దిష్ట  ప్రయోగాన్ని చేస్తున్నప్పుడు ఆ ప్రయోగములో రెండు చెడు ఫలితాలు ఉన్నాయి అని మనము నిర్ణయించుకోవాలి అదేవిధంగా ప్రయోగము చేస్తున్న సమయములో జంతువు పడే బాధను మనము సమర్ధించుకోలేము. జంతువుల మీద ప్రయోగాలు ఎవరికి కావాలి? అనె విషయం మీద మనం కొన్ని ప్రశ్నలు వేసుకోవాలి.

### ప్రయోగమనేది తప్పని సరిగా బాధని కలిగించాలా?
కొన్ని సందర్భాలలో ప్రయోగం చేస్తూ ఉన్నప్పుడు  జంతు యొక్క బాధను తగ్గించే అవకాశమే ఉండకపోవోచ్చు ఏది ఏమైనా కాని ఆ జంతు యొక్క బాధను తగ్గించటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

### ప్రయోగామనేది స్పష్టమైన సమాధానాన్ని ఇస్తుందా?
అన్ని ప్రయోగాలు కూడా ఉపయోగకరమైన ఫలితాలు ఇచ్చే విధంగా రూపకల్పన చేయ బడ్డాయి ఆవిధంగా చేయబడక పోయినట్లయితే ఆ ప్రయోగం అనేది శాస్త్రీయముగా మరియు నైతికముగా అంగీకారయోగ్యం కాదు.

### ప్రయోగామనేది క్రొత్త అంశాలను కనుగోనకలుగుతుందా ?
ఇటీవల కాలం వరకు విశ్వవిద్యాలయాలలో కొన్ని సైన్సు తరగతులలో శరీరశాస్త్ర తరగతులలో బ్రతికి ఉన్న జంతువులను ఉపయోగించటం సర్వ సాధారణం. ఆధునిక బోధనా పద్ధతులను బట్టి ఈ యొక్క జంతు ప్రయోగాలను సమర్తించు కోవటం చాలా కష్టం.

**సౌందర్య సాదనాల కోసం ఆహర సంబంధిత ప్రయోగాల కోసం చేసే ప్రయోగాలను సమర్ధించ వొచ్చా?**
జంతు ప్రయోగం అనేది తప్పుగా మనం చుసినట్లయితే అంతగా అవసరము లేని వాణిజ్య పరమైన బద్రత లేని ఉత్పత్తులను యొక్క బద్రతను పరీక్షించటానికి ఇబ్బంది పెడుతూ ఉంటె వాటి గురించి మనము ప్రశ్నించుకోవలసిన అవసరము ఎంతైనా ఉంది. జంతువులను హింసించి ఆహర యొక్క బద్రతను సౌందర్య సాధనాల యొక్క బద్రతను కనుగోనటం ద్వారా ఉత్పత్తి చేసే అటువంటి ఉత్పత్తులను వాడటం మనకు ఇష్టమా?

చాలా మంది ప్రజలు వారి యొక్క అందాన్ని సంతృప్తి పరుచుకోటానికి సౌందర్య సాధనాలను ఉపయోగిస్తూ ఉంటారు. అయితే సమాజములో అంగికరించ బడటానికి ముఖము మీద మచ్చలు ఉన్న వారు, ఇంకా వేరే రకమైన మచ్చలు ఉన్నవారు ఈ యొక్క సౌందర్య సాధనాలను ఉపయోగించటం అంగికార యోగ్యమైనదేనా? వ్యాపారము యొక్క అభివృద్ధి జంతువుల యొక్క బాధను తక్కువ చేసి చూపుతుందా?

వాణిజ్య పరమైన కారణాల చేత జంతు ప్రయోగాలను మనము నిషేధించినట్లయితే కొన్ని లక్షల జంతువులకు ఒక ప్రత్యేకమైన వ్యవసాయ పద్ధతులలో చికిత్స చేస్తూ ఉండే విధానాన్ని కూడా మనము ఆలోచించాల్సిన అవసరము ఉన్నది.

క్రొత్తగా వచ్చే మందులన్నిటిని పరిక్షించాల్సిన అవసరము ఉన్నదా? మందుల పరిశ్రమల వారు ఉత్పత్తి చేసే మందులను జంతువుల మీద ప్రయోగము చేసిన తరవాతే మనము ఉపయోగించాలి అనె విషయాన్ని జంతు హక్కుల ప్రచారకులు నమ్మరు. అయితే ప్రస్తుతం మనకు లభించే కొన్ని మందులు కొన్ని రకాలైన వ్యాధులను నయము చేయగలుగుతున్నాయి. కొన్ని రకాలయిన మానసిక ఆనారోగ్య పరిస్థితులకు మరియు కొన్ని రకాలయిన కేన్సర్లకు చికిత్స విధానాలు చాలా తక్కువగా ఉన్నాయి.

క్రొత్త మందులను రోగులకు పరీక్షించే ముందు వాటిని జంతువుల మీద ప్రయోగించాల్సిన అవసరము ఉన్నది అని నియమాలు చెప్తు ఉన్నాయి.

అనేక రకాలయిన మందులు నిర్దిష్టమైన ప్రభావాన్ని చూపించే విధంగా తాయారు చేయ బడుతు ఉన్నాయి. మందులను జంతువుల మీద ప్రయోగించటం ద్వారా కొన్ని ఉహించని దుష్ పరిణామాలను కనుగోనగలుగుతున్నాము. దీని ద్వారా ఆ యొక్క మందులను మానవులకు ఉపయోగించటం నిషేదిస్తూ ఉన్నారు. రోగులకు ఎంత పరిమాణములో మందులు ఇవ్వాలి అనే విషయం కూడా ఈ జంతు ప్రయోగాల వలన డాక్టర్స్ తెలుసుకోగలుగుతున్నారు. కొన్ని సందర్భాలలో రోగి తన రోగం ద్వారా పడే బాధను నివారించటానికి మన దగ్గర సరైన చికిత్సలు లేవు. అనేక మంది ఆలోచించేది ఎమిటంటే మందులను జంతువులలో ప్రయోగించటం అనేది అమోధ్యముగా భావిస్తారు.

**మనవ ఆరోగ్యాలకు ఎటువంటి ఉపయోగము లేని జంతు ఉపయోగకరము లేని జంతు ప్రయోగాలను మనము సమర్ధిన్చావొచ్చా?**
కొన్ని సందర్భాలలో శాస్త్రవేత్తలు మానవ ఆరోగ్యముతో సంబంధము లేని కొన్ని రకాలయిన జంతు పరీక్షలను చేస్తూ ఉంటారు. వారు ఆ యొక్క ప్రయోగాలను ఎంతో శ్రద్ధతో చేస్తూ ఉంటారు కాని వాటి ద్వారా ఎటువంటి ఉపయోగము మనుష్యులకు ఉండదు అని ఆ సమయములో అనిపిస్తుంది. శాస్త్రవేత్తలు చేసే ప్రతి యొక్క ప్రయోగము మానవుని ఆరోగ్య కొరకు ఉపయోగపడాలి అని అనుకునే ప్రతి యొక్క వ్యక్తి ఇటువంటి రకాలయిన ప్రయోగాలకు ఏ మాత్రము అంగీకరించరు.

అయితే శాస్త్రవేత్తలు దీనికి యిచ్చే ఉదాహరణ ఏమిటంటే ? ఈగ లార్వా దశలో ఉన్నప్పుడు దాని ఖనజాలంలో వచ్చే మార్పుల ద్వారా అది ఏ విధంగా ఈగగా మారుతుందో అదే విధంగా మానవులలో వచ్చే కాన్సర్ల వంటి కణాలు కూడా అదే విధంగా అభివృద్ధి చెంది అది ప్రాణాంతకమైన కేన్సర్ గా మారుతుంది. ఈ

విధముగా జంతువుల గురించి చదవటం వలన మానవులలో వచ్చే అనేక రకాలయిన వ్యాధులు యొక్క అభివృద్ధిని తెలుసుకుని వాటిని నివారించ గలిగే క్రొత్త మందులను శాస్త్రవేత్తలు కనుగోనగలుగుతున్నారు. అయితే ఈ ప్రయోగాల యొక్క ప్రారంభములో ప్రయోగము యొక్క ఫలితము ఎమిటో ఎవరు కూడా ఖచ్చితముగా చెప్పలేరు.

**జన్యు మార్పిడి జరిగిన జంతువులను గురించిన విషయము ఏమిటి?**
మానవులు కొన్ని వేల సంవత్సరాల నుంచి జన్యు పరంగా యితర జాతులను మోసం చేస్తున్నారు. ఆధునిక గొర్రెలు మరియు పశువులు ఎన్నిక ప్రక్రియలో జరిపిన సంతాన ఉత్పత్తికి ఫలితాలుగా ఉన్నాయి. కొన్ని తరాల నుంచి రైతులు ఒక ప్రత్యేకమైన ఉన్నిని అధికముగా పాలను యిచ్చే పశువులను ఉత్పత్తి చెయ్యాలి అనె ఉద్దేశంతో పని చేస్తు ఉన్నారు. సాంప్రదాయక సంతాన ఉత్పత్తి విధానం ఎంతో క్రూరమైన మరియు హిమ్సాత్వికమైన "పిట్ బుల్" అనె కుక్కల జాతులను ఉత్పత్తి చేయగలిగారు అంతేకాకుండా శంకర జాతి తోడేళ్ళను కూడా ఉత్పత్తి చేయ గలిగారు.

జన్యు మార్పిడి జంతువులు మరియు సొంతముగా సృష్టించిన జంతువులు అనేవి ప్రత్యేకమైనవి ఎందుకంటే సహజ పద్ధతిలో ఉత్పత్తి చేసిన జంతువులు కంటె వీటికి ఎన్నో ప్రముక్యమైన లక్షణాలు ఉన్నాయి. సందేహం లేకుండా ఆధునిక జన్యు శాస్త్ర పద్ధతిలో జంతువులను ఉత్పత్తి చేయటము అదే విధంగా సంతాన ఉత్పత్తి పద్ధతిలో జంతువులను ఉత్పత్తి చేయటము మధ్య ఎటువంటి నైతిక పరమైన తేడాలు లేవు. ఇది కేవలము ఒకే రకమైన ముగింపుని సాదించే ఒక ప్రభావవంతమైన మార్గము. ఇతర జంతువుల యొక్క ప్రయోగాలను ఏవిధంగా నిషేదిస్తున్నారో లేదా ఆమోదిస్తూ ఉన్నారో అదే విధముగా జన్యు మార్పిడి వలన కలిగిన జంతువుల మీద చేసే ప్రయోగాలను కూడా ఒకే పద్ధతిలో చూడాలి. క్రొత్త మందులను ఉత్పత్తి చేయటానికి క్లోన్నింగ్ చేయబడిన జంతువులను ఉపయోగించినట్లు అయితే అది అంగికార యోగ్య అవుతుంది, కాని అదే సాంకేతికత మానవుల మధ్య ఉపయోగించ కలిగిన సామర్థ్యాన్ని కలిగి ఉంది. అయితే చాలా మంది ప్రజలు ఇటువంటి ప్రయోగాలను అసహ్యించుకుంటారు.

**ప్రయోగాలలో జంతువులు పడే బాధకు తగిన న్యాయం జరగకపోవటం గురించి సమాదానం.**
మనం అన్ని విషయాల చేత భారముగా మారినప్పుడు మనకి కొన్ని సవాళ్ళు అనేవి మిగులుతాయి. మనము సంపదించటానికి తగినంత శ్రద్ధ తీసుకుంటున్నామా? జంతువుల మీద ప్రయోగము చేసి ఉత్పత్తి చేసే ఉత్పత్తులను వాడకూడదు అని మనము అనుకుంటూ ఉంటాము లేదా ప్రస్తుతము జరుగుతున్న జంతు ప్రయోగాలన్నింటికి లేదా కొన్నింటికి నిరసన తెలియచేయాలి అని అనుకుంటాము. దీనికి సమానముగా మనుష్యుల ప్రయోగాలకు ఉపయోగ పడే జంతు ప్రయోగాలను మనము రక్షిస్తూ ఉన్నాము ఎందుకంటే శాస్త్రవేత్తలు వారు చేసే ప్రయోగ పరిశీలనలు ఎటువంటి ఫలితాలకు దారి తిస్తున్నాయో ముందుగానే తెలియటము వలన వాటిని మనము అంగికరిస్తాము. కొంత మంది శాస్త్రవేత్తలు చేసే విపత్కరమైన వాదనల ద్వారా లేదా తీవ్రవాదులు లాగా బాంబులు వేసి కాని జంతు హక్కుల కోసం పోరాడే వారు ఎవరినైనా సరే వారి వైపు తిప్పు కోవటానికి ప్రయత్నిస్తారు.

**సూచనలు**

1. జంతువులు (శాస్త్రీయ పద్ధతులు) 1986 చట్టం.
2. సింగర్ పీటర్ (ఏనిమల్ లిబరేషన్) పిమ్లికో 1975.
3. ఆదికాండం 1:26 - 27.

**మరి ఎక్కువగా చదవటానికి**

కామెరాన్. ఎన్ మరియు షార్ట్. డి, ఆన్ బీయింగ్ హ్యూమన్ - స్పెసిసుమేన్ మరియు ది ఇమేజ్ అఫ్ గాడ్ (సి ఏం ఎఫ్) 1991.

గరనేర్ ఆర్. ఎనిమల్స్, పాలిటిక్స్ మరియు మొరాలిటీ. మాంచెస్టర్ యూనివర్సిటీ ప్రెస్, 1993.
గోల్డ్ ఏం. ఏనిమల్ రైట్స్. జాన్ కార్పెంటర్ ప్రెస్, ఆక్స్ఫర్డ్, 1995.
నోర్త్కట్ ఏం. ది ఇన్విరోన్మెంట్ అండ్ క్రిస్టియన్ ఎథిక్స్. కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రెస్, 1996.
థామస్ కె. మేన్ అండ్ ది నేచ్యురల్ వరల్డ్, పెంగ్విన్. 1986.